మాజీ సీఐ దుర్గారావుకు..
బెయిల్

ఖైరతాబాద్, ఫిబ్రవరి 6: పంజాగుట్ట మాజీ సీఐ దుర్గారావుకు షరతులతో కూడిన బెయిల్ మంజూరైంది. మాజీ ఎమ్మెల్యే కొడుకుకు సంబంధించిన కేసులో దుర్గారావును డిసెంబర్ 26న సస్పెండ్ చేయగా, నాటి నుంచి పరారీలో ఉన్న అతడిని సోమవారం ఆంధ్రప్రదేశ్‌లోని గుంతకల్‌లో పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం నాంపల్లి కోర్టులో హాజరుపర్చగా, విచారణ అనంతరం ఎట్టి పరిస్థితుల్లో దేశం విడిచి వెళ్లిపోవద్దని, పోలీసుల విచారణకు సహకరించాలని సూచిస్తూ బెయిల్ మంజూరు చేశారు. కాగా, ఈ ఘటనలో మొత్తం 15 మందిపై కేసు నమోదు చేసినట్లు వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ మీడియాకు వెల్లడించారు. సదరు మాజీ ఎమ్మెల్యే కొడుకు 2022లో కూడా జూబ్లీహిల్స్‌లో ఓ కారు ప్రమాదం చేయగా, బాలుడు మరణించాడన్నారు. త్వరలోనే ఆ కేసు కూడా తిరిగి విచారణ చేస్తామన్నారు. ప్రస్తుతం దుబాయ్‌లో నలుగురు నిందితులు ఉన్నారని, త్వరలోనే వారిని సైతం అరెస్టు చేస్తామన్నారు.

అడ్డొచ్చాడని అంతం చేశాడు..

మద్యం మత్తులో అన్నతో గొడవపడ్డ తమ్ముడు

మామ గుండెలో కత్తిని దింపి హతమార్చిన అల్లుడు

మధురానగర్ పీఎస్ పరిధిలో దారుణం

అభిషేక్ అలియాస్ బంటి

వెంగళరావునగర్, ఫిబ్రవరి 6: బూట్లు తొడుక్కుని.. మద్యం మత్తులో బెడ్‌పై నిద్రిస్తున్న తమ్ముడిని మందలించాడు ఆ అన్నయ్య. వారిద్దరి మధ్య గొడవను ఆపేందుకు మామ ప్రయత్నించాడు. అడ్డొచ్చాడనే అక్కసుతో మామ గుండెలో కత్తిని దింపి అల్లుడు హతమార్చాడు. ఈ దారుణం మధురానగర్ పోలీసుస్టేషన్ పరిధిలోని జవహర్‌నగర్‌లో జరిగింది. ఎస్.ఐ. సాయినాథ్ రెడ్డి కథనం ప్రకారం.. నిజాంపేటలో నివాసముండే వనపర్తికి చెందిన సంగెపోగు ప్రవీణ్ మోజెస్ (26) కారు డ్రైవర్. ఈ నెల 4న తన సెల్‌ఫోన్‌ను రిపేరు చేయించుకునేందుకు వరుసకు అల్లుడైన అభిలాష్‌తో కలిసి ఎర్రగడ్డకు వెళ్లాడు. ఫోన్ రిపేరయ్యాక.. అదే రోజు రాత్రి అభిలాష్‌తో కలిసి జవహర్‌నగర్‌లోని వారి ఇంటికి వెళ్లాడు. అభిలాష్ తమ్ముడు అభిషేక్ అలెక్స్ అలియాస్ బంటి (24) మద్యం తాగిన మత్తులో బెడ్‌పై బూట్లతోనే నిద్రపోయి ఉండటాన్ని గమనించాడు. బూట్లు విప్పి నిద్రపొమ్మంటూ తమ్ముడు అభిషేక్‌ను అన్న అభిలాష్ మందలించాడు. దీంతో అన్నాదమ్ములిద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ కొట్లాటను విడిపించి, సర్ధిచెప్పేందుకు ప్రవీణ్ మోజెస్ ప్రయత్నించాడు. అడ్డొచ్చాడనే అక్కసుతో వంట గదిలో ఉన్న కత్తితో ప్రవీణ్ మోజెస్ గుండెలో పొడిచాడు అభిషేక్. కత్తి పోటుతో విలవిలలాడుతూ ప్రవీణ్‌మోజెస్ కుప్పకూలిపోయాడు. చికిత్స నిమిత్తం అమీర్‌పేటలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించగా.. మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనా స్థలానికి వెళ్లి ఆధారాలు సేకరించారు. ప్రవీణ్ మోజెస్‌ను హత్య చేసిన అభిషేక్ అలియాస్ బంటిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హతుడి తల్లి మార్తా ఇచ్చిన ఫిర్యాదు మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

చిట్ ఫండ్ పేరుతో కుచ్చుటోపీ

మాదాపూర్, ఫిబ్రవరి 6: చిట్ ఫండ్ పేరుతో ప్రజలను నిట్టనిలువునా ముంచారు. కోట్లాది రూపాయలు వసూలు చేసి.. బోర్డు తిప్పేశారు. ఈ ఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇన్‌స్పెక్టర్ మల్లేశ్ కథనం ప్రకారం.. ఉప్పల్ నివాసి ఎల్పుల శ్రీనివాస్, ఎల్పుల రాకేశ్ వర్మ, మంచిర్యాల జిల్లాకు చెందిన గణేశ్ కలిసి 2023, మే నెలలో మాదాపూర్‌లోని మెట్రో పిల్లర్ నంబర్ 1720 వద్ద సమతా మూర్తి చిట్ ఫండ్ ప్రై.లిమిటెడ్‌ను ప్రారంభించారు. చిట్టీల పేరుతో జనం నుంచి భారీగా డబ్బులు వసూలు చేసి, ఇటీవల బోర్డు తిప్పేశారు. మోసపోయామని గుర్తించిన బాధితులు.. మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులు రాఖేశ్ వర్మ, శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. మరో నిందితుడు గణేశ్ పరారీలో ఉన్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

కోఠి ప్రసూతి దవాఖానలో..
మూడు రోజుల పసికందు మృతి

వైద్యుల నిర్లక్ష్యమంటూ బంధువుల ఆందోళన

పసికందు మృతిలో వైద్యుల నిర్లక్ష్యమేమి లేదు

దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ కె.రాజ్యలక్ష్మి

వార్డులో ఫర్నిచర్ ధ్వంసం, వైద్యులను దూషించిన వారిపై పోలీసులకు ఫిర్యాదు

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 6: సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖానలో మూడు రోజుల ఓ పసికందు మృతి చెందాడు. ఈ మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ బంధువులు ఆందోళన చేపట్టారు. వివరాలిలా ఉన్నాయి.. గోల్కొండకు చెందిన సాయికిరణ్, కవిత దంపతులు. ఈ నెల 9న కవిత తీవ్ర నొప్పులతో రాత్రి 8.30 గంటల సమయంలో దవాఖానలో చేరింది. నెలలు నిండటంతో అదే రోజు రాత్రి 10.40 గంటలకు కవిత మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఆ పసికందు 2.6 కిలోల బరువుతో జన్మించాడు. 5వ తేదీ మధ్యాహ్నం ఆ పసికందు శరీరంలో ఉష్ణోగ్రత తగ్గి.. నీరసించడంతో వైద్యులు ఎస్ఎన్‌సీయూలో పరీక్షించి.. బాబు ఆరోగ్యంగానే ఉన్నాడని తెలిపారు. పుట్టిన 24 గంటలలోపు శిశువులకు ఇచ్చే వ్యాక్సిన్ ఇచ్చారు. సోమవారం తెల్లవారు జామున నాలుగు గంటల ప్రాంతంలో పసికందు నీలం రంగులోకి మారి.. తీవ్ర అస్వస్థతకు చేరుకున్నాడు. కుటుంబ సభ్యులు వెంటనే వైద్యుల వద్దకు వెళ్లగా.. బాబు మరణించినట్లు తెలిపారు. సాధారణంగా బాబును పడుకోబెట్టి పాలు తాగించడంతో ఇలాంటిది సంభవిస్తుందని వైద్యులు పేర్కొన్నారు. అయితే, బంధువులు మాత్రం.. పసికందు మృతి చెందడానికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ ఆరోపిస్తూ ఆందోళన చేపట్టారు. వైద్యులు తక్షణమే రావాలంటూ వార్డులో ఉన్న మందుల ట్రేలను, ఫర్నిచర్‌ను కిందపడేశారు. వారిని సముదాయించేందుకు వెళ్లిన ఆర్ఎంఓపై దూషణలు చేస్తూ.. దాడికి పాల్పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ కె.రాజ్యలక్ష్మి పసికందు మృతికి కారణాలు తెలుసుకొని బంధువులతో చర్చించి, వారిని సముదాయించి ఆందోళనను విరమింపజేశారు. అనంతరం బంధువులు పసికందు మృతదేహాన్ని తీసుకొని అక్కడి నుంచి వెళ్లి పోయారు. దవాఖానలో ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ కొత్తపల్లి ముత్తు ఆస్పత్రికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.

నేలపై పడుకోబెట్టడంతోనే..

కోఠి మెటర్నటీలో శనివారం రాత్రి 10.40 నిమిషాల సమయంలో పుట్టిన మగ బిడ్డ పూర్తి ఆరోగ్యంతో జన్మించాడు. మూడు రోజుల పాటు ఆరోగ్యంగానే ఉన్న ఆ పసికందు.. మూడు రోజుల తర్వాత మృతి చెందడంతో బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పుట్టిన పిల్లలకు తల్లి పాలే శ్రేయస్కరమని, తల్లిపాలు సరిపోని పక్షంలో ఇతర పాలను తాగిస్తారని వైద్యులు తెలిపారు. ఈ కేసులో పసికందును పడకపై కాకుండా బంధువులు నేలపై పడుకోబెట్టారని, బాబును పడుకోబెట్టే పాలు తాగించారని, ఆ పాలు ఊపిరితిత్తుల్లోకి దిగి పసికందు మృతి చెంది ఉంటాడని వైద్యులు చెబుతున్నారు. పసికందు శరీరంలో ఉష్ణం, షుగర్ లెవెల్ తగ్గడం వంటి లక్షణాలతో మృతి చెంది ఉండవచ్చని వైద్యులు భావిస్తున్నారు.

వైద్యుల నిర్లక్ష్యమేమి లేదు: డాక్టర్ కె.రాజ్యలక్ష్మి

పసికందు మృతిపై దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ కె.రాజ్యలక్ష్మిని వివరణ కోరగా.. వైద్యుల నిర్లక్ష్యమేమి లేదన్నారు. ఈ నెల 9న జన్మించిన బాబు.. మూడు రోజుల పాటు ఆరోగ్యంగానే ఉన్నాడని తెలిపారు. తల్లి పక్కన ఉండాల్సిన బాబును సోమవారం రాత్రి పసికందు అమ్మమ్మ తనతో పాటు కింద పడుకోబెట్టుకున్నదని తెలిపారు. దీంతో ఆ పసికందు టెంపరేచర్ ఒక్కసారిగా పడిపోయిందని, వైద్యులు అందుబాటులో ఉన్నా.. సమాచారం ఇవ్వలేదన్నారు. తెల్లవారు జామున బాబు మృతి చెందితే.. కుటుంబ సభ్యులు వారి తప్పును వైద్యులపైకి నెట్టడం ఎంత వరకు సమంజసమని అన్నారు. కుటుంబ సభ్యులు దవాఖానలోని మూడవ అంతస్తులో ఉన్న పోస్ట్ ఆపరేటివ్ వార్డులోకి ప్రవేశించి ఫర్నిచర్, రోగులకు ఇచ్చే మందుల ట్రేలను ధ్వంసం చేశారని, తోటి రోగులను భయభ్రాంతులకు గురి చేశారన్నారు. దవాఖానపై దాడికి పాల్పడిన వారిపై సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు.

గంజాయి విక్రయిస్తూ..

బంజారాహిల్స్, ఫిబ్రవరి 6: గంజాయి వ్యసనానికి బానిసైన ఓ బీటెక్ విద్యార్థి.. గంజాయి విక్రేతగా మారి కటకటాల పాలయ్యాడు. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. చిత్తూరు జిల్లాకు చెందిన కె.సోమేశ్వర్ రెడ్డి (22) కృష్ణానగర్‌లో నివాసం ఉంటాడు. ఉస్మానియా యూనివర్సిటీలో బీటెక్ మూడో సంవత్సరం చదువుకుంటున్న సోమేశ్వర్‌రెడ్డికి గత కొంతకాలంగా స్నేహితుల ద్వారా గంజాయి అలవాటయ్యింది. తరచూ గంజాయి సేవించడంతో పాటు దానిని విక్రయిస్తూ డబ్బులు సంపాదించడం అలవాటుగా మారింది. ఈ క్రమంలో సోమవారం అర్ధరాత్రి జూబ్లీహిల్స్ రోడ్ నం. 5లోని మెట్రో స్టేషన్ సమీపంలో గంజాయి విక్రయించేందుకు వచ్చిన సోమేశ్వర్‌రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని తనిఖీ చేయగా.. 170 గ్రాముల గంజాయి లభించింది. దీంతో అతడిని అరెస్టు చేసిన పోలీసులు మంగళవారం రిమాండ్‌కు తరలించారు.

అనధికారిక నగదు లావాదేవీలు..

వెంగళరావునగర్, ఫిబ్రవరి 6: అనధికారికంగా నగదు లావాదేవీలు జరుగుతున్నాయన్న సమాచారంతో అమీర్‌పేటలోని ఓ కన్సల్టెన్సీ కార్యాలయంపై ఎస్ఆర్ నగర్ పోలీసులు దాడిచేసి, అయిదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్దనుంచి రూ.కోటి నగదు స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ సతీష్ కథనం ప్రకారం.. అమీర్‌పేట ధరంకరం రోడ్డులోని అతిథి ఇన్ హోటల్ ఎదురుగా ఉన్న ఎమినెంట్ కన్సల్టెంట్స్ కార్యాలయంలో పెద్ద మొత్తంలో నగదు లావాదేవీలు జరుగుతున్నాయని పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో పోలీసులు దాడి చేశారు. సిద్దిపేట జిల్లా ములుగు మండలంలోని కొత్తూరుకు చెందిన జి.గోవర్ధన్.. రూ.కోటి నగదును అక్కడున్న కొందరికి అప్పగిస్తుండటంతో పోలీసులు పట్టుకున్నారు. నగదుకు సంబంధించిన వివరాలను వారు పోలీసులకు వెల్లడించలేదు. సరైన ధ్రువపత్రాలు లేకపోవడంతో పోలీసులు నగదును స్వాధీనం చేసుకొని, గోవర్ధన్‌తో పాటు ఎస్.వీరన్న, టి.సుదర్శన్, ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, ఎస్.సత్యనారాయణను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌పై కేసు కొట్టివేత

నాంపల్లి కోర్టులు, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ) : ఆర్టీసీ బస్సుపై రాళ్లతో దాడి చేసిన ఘటనలో చాదర్‌ఘాట్ పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసును విచారించిన 8వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌పై ఉన్న కేసును కొట్టివేస్తూ మంగళవారం తీర్పు ప్రకటించింది. చాదర్‌ఘాట్ మీదుగా వెళ్తుండగా రాళ్లు రువ్వారని 2015లో ఆర్టీసీ డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు 9 మందిపై కేసు నమోదు చేశారు. అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయడంతో.. విచారణ చేపట్టిన కోర్టు.. సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసింది. సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం ముద్దాయిలు నేరం చేయలేదని, వారిపై నమోదైన కేసును కొట్టివేస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

చికాగోలో లంగర్‌హౌస్ యువకుడిపై దాడి

మెహిదీపట్నం, ఫిబ్రవరి 6: ఉన్నత విద్యాభ్యాసం కోసం అమెరికాలోని చికాగో నగరానికి వెళ్లిన హైదరాబాద్ వాసిపై గుర్తు తెలియని అగంతకులు దాడిచేసి గాయపర్చారు. అతడిపై దాడి జరిగిన సమయంలో సీసీ కెమెరాల్లో రికార్డయిన వీడియో మంగళవారం వైరల్ కావడంతో లంగర్‌హౌస్‌లో కలకలం సృష్టించింది. చికాగోలోని ఇండియానా వెస్లీ యూనివర్సిటీలో మాస్టర్స్ విద్య కోసం లంగర్‌హౌస్‌కు చెందిన మజహర్ అలీ వెళ్లాడు. సోమవారం రాత్రి ఇంటికి వెళ్తున్న అతడిపై నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు దాడిచేసి, సెల్‌ఫోన్ లాక్కొని పారిపోయారు. దాడి తర్వాత సదరు యువకుడు సెల్ఫీ వీడియో తీసి.. తనను కాపాడాలంటూ ఆ వీడియో పోస్ట్ చేశాడు. అది మంగళవారం మధ్యాహ్నం నుంచి వాట్సాప్‌లో వైరల్ కావడంతో లంగర్‌హౌస్‌లో కలకలం సృష్టించింది.

దొంగ అరెస్టు.. 12 లక్షల సొత్తు స్వాధీనం

వివరాలను వెల్లడిస్తున్న ఏసీపీ శివభాస్కర్

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 6 : పట్టపగలు పక్కాగా రెక్కీ నిర్వహించి.. ఇండ్లల్లో దొంగతనాలకు పాల్పడుతున్న ఓ యువకుడిని కేపీహెచ్‌బీ కాలనీ పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ శివభాస్కర్ వివరాలను వెల్లడించారు. ఏపీలోని నర్సారావుపేట జిల్లాకు చెందిన పెదవల్లి సంజయ్‌కుమార్ (23) ఉద్యోగం కోసం వచ్చి.. కేపీహెచ్‌బీ కాలనీ సమీపంలోని అడ్డగుట్టలో ఉన్న ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటున్నాడు. అతడు గతంలో ఏపీలోని తిరుపతి పరిసర ప్రాంతాల్లో ఐదు దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి, తిరిగి జైలు నుంచి విడుదలయ్యాడు. కాగా, జనవరి 30న కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన జి.వి.కృష్ణారావు ఇంట్లో పట్టపగలే దొంగతనం జరిగింది. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులకు మంగళవారం కేపీహెచ్‌బీ కాలనీలో అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించిన సంజయ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో నేరాలు చేసినట్లు అంగీకరించాడు. అతడి వద్ద నుంచి రూ.12 లక్షల విలువైన 20.70 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకుని, రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఇన్‌స్పెక్టర్ వెంకన్న, డీఐ రాజేందర్‌గౌడ్, సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

మహిళలను వేధిస్తే కఠిన చర్యలు

రాచకొండ సీపీ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ): బాలికలను, మహిళలను వేధించే పోకిరీలపై రాచకొండ షీ టీమ్స్ ఉక్కుపాదం మోపుతున్నదని రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. 15 రోజుల వ్యవధిలో 108 మంది ఆకతాయిలను షీ టీమ్స్ పట్టుకున్నాయని, వారిలో 67 మంది మేజర్లు, 41 మంది మైనర్లు ఉన్నారని, వారికి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించినట్లు సీపీ వెల్లడించారు. గత నెల 16 నుంచి 31వ తేదీ వరకు 133 ఫిర్యాదులు అందాయని రాచకొండ మహిళా రక్షణ విభాగాధిపతి డీసీపీ ఉషా విశ్వనాథ్ తెలిపారు. ఆయా ఫిర్యాదులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకున్నామని తెలిపారు.

అతివేగానికి కళ్లెం..!

రవాణా వాహనాలకు స్పీడ్ గవర్నర్స్ బిగింపుపై ఆర్టీఏ ప్రత్యేక దృష్టి

సిటీబ్యూరో, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ) : వేగం ప్రమాదం.. మరి వేగాన్ని నియంత్రించడం ఎలా..? అతివేగంతో వచ్చే దుష్ఫలితాలపై రోడ్డు భద్రతా మాసోత్సవంలో భాగంగా ఆర్టీఏ అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. అందులో భాగంగానే గ్రేటర్‌లో వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు రవాణా శాఖ ప్రత్యేక డ్రైవ్ చేపడుతోంది. రవాణా విభాగంలోని వాహనాలకు తప్పనిసరిగా స్పీడ్ గవర్నర్ (వేగ నియంత్రణ పరికరం)ను ఏర్పాటు చేసుకుంటేనే ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌ను ఆర్టీఏ అధికారులు జారీ చేస్తున్నారు. వేగ నియంత్రణ పరికరాలు ఉంటేనే వాహనాలు రోడ్లపై తిరిగేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు జరుగుతుండటంతో గ్రేటర్‌లో రవాణా అధికారులు వేగ నియంత్రణ పరికరాల బిగింపు ప్రక్రియపై దృష్టి పెట్టారు. రవాణా శాఖ లెక్కల ప్రకారం రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్‌లో 80 లక్షలకు పైగా వాహనాలు ఉన్నాయి. వీటిలో స్కూల్ బస్సులు 24వేలు, పెట్రోల్, డీజిల్, ప్రమాదకర రసాయనాలను తరలించే వాహనాలు సుమారు 27 వేల వరకు ఉన్నాయి. ఇవన్నీ నిత్యం నగరంలో తిరుగుతుంటాయి. తాజాగా.. అధికారుల తనిఖీల్లో వేగ నియంత్రణ పరికరాన్ని అమర్చకుండా రోడ్డెక్కిన వాహనాల యజమానులపై చర్యలు తీసుకున్నారు. కొన్ని వాహనాలను సీజ్ చేశారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవంలో భాగంగా వేగ నియంత్రణపై అధికారులు డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్నారు.

వీటికి తప్పనిసరి..!

- రవాణా విభాగంలో విద్యా సంస్థలకు చెందిన బస్సులు.
- మ్యాక్సీ క్యాబ్‌లు.
- చెత్త తరలించే వాహనాలు.
- భారీ తవ్వకాలు చేపట్టే వాహనాలు.
- ప్రమాదకర రసాయనాలు, గ్యాస్, డీజిల్, పెట్రోల్ తరలించే ట్యాంకర్లకు వేగ నియంత్రణ పరికరాలను తప్పనిసరిగా అమర్చుకోవాల్సి ఉంటుంది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BORE WELLS



★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్రు: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313874

WATER PROOFING

★ SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-319706

★శ్రీ సాయి భవాని వాటర్ ప్రూఫింగ్ టెర్రస్, సీలింగ్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజ్ అయినా కెమికల్స్‌వే, 10 సం।। గ్యారంటీగా చేయబడును. ఫోన్: 9948270898. NT-319236

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319663

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్రు: 9392468282, 8333030227. NT-319375

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319697

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 19/04-రామేశ్వరం 24 స్లీ।।; ★కాశీ యాత్ర-13/03, 23/03, 18/04, 23/04, 04/05, 19/05, 23/05, 02/06; ★ముక్తినాథ్ యాత్ర-28/03, 25/04; ★చార్‌ధామ్-12/05, 23/05, 26/05; ★అమరనాథ్-02/07, 16/07 @ 9908844377. NT-313879

దర్శనం టూర్స్ & ట్రావెల్స్

★5/5-నర్మదా పుష్కరాలు, ఓంకారేశ్వర్; ★20/05-చార్‌ధామ్ యాత్ర; ★06/06-కాశీ, అయోధ్య, గయ; ★16/06-కాశీ, నేపాల్, ముక్తినాథ్. సంప్రు: 8121682275 / 9849747093. NT-319666

FINANCIAL SERVICES

★ఫైనాన్షియల్ సర్వీస్ మీ యొక్క కొత్త & పాత JCB, కార్, లారీలు, హిటాచి, బోర్‌వెల్ వాహనములకు లోన్స్ & ఇన్సూరెన్స్ చేయించబడును. 9848797778 / 9676795571. NT-311522

INVESTMENT

★ప్రముఖ రియల్ ఎస్టేట్, బిల్డర్స్ & INFRA కంపెనీకి పెట్టుబడి కావలెను. Monthly Returns & Land రిజిస్ట్రేషన్ చేయబడును. Ph: 8464919899. NT-319186

PLOT FOR SALE

★100 ఫీట్ల రోడ్ ఫేసింగ్‌తో HMDA & RERA వెంచర్ @ ఆదిభట్ల TCS, కొంగరకలాన్ పాక్స్‌కాన్, రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు దగ్గరలో విల్లా ప్లాట్లు కలవు. 9052096001. NT-319348

★షాద్‌నగర్ టౌన్‌కి అతి సమీపంలో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన DTCP/RERA (LP. 226/2023/H) వెంచర్‌లో అన్ని సదుపాయాలతో డైరెక్ట్ కంపెనీనందు ప్లాట్లు గజం: 7,499/- & 9,999/-. ఫ్రీ విజిట్‌కై: 8897390163. NT-319813

★షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో గజం: 15,999/- వేలకే HMDA Approvedతో ఇల్లు కట్టుకోవడానికి రెడీగా ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-319386

LAND FOR SALE

★అగ్రికల్చర్ ల్యాండ్ ఫర్ సేల్: 1 ఎకర @ బోనగిరి యాదాద్రి జిల్లా, నియర్ వివేరా హోటల్ ప్రక్కన. సంప్రదించండి: 9848031695, 6303237570. NT-313882

★నారాయణఖేడ్ దగ్గరలో 1 గుంట భూమి 1.2 లక్షలకు, 5 గుంటలకు 5 లక్షలు మాత్రమే, 1 ఎకరానికి 19.9 లక్షలు భూమి అమ్మకానికి కలదు + మార్కెటింగ్ టీం కావలెను. Ph: 6304614531. NT-319385

FLAT FOR SALE

★2BHK W/F Ground Floor, 1137 Sft., 35.1 Sq.yds. UDS, Semi Gated 6yr. Old. Price-88LK, Slightly Negotiable @ Masjidbanda, Kondapur, Ph.No. 8978982622 & 9000321789. NT-319817

HOUSE FOR SALE

★HMDA Layout INDP Houses 167 Sq.yds. 72L, 1290 Sft. Ready to occupy, WGL H/W, Annojiguda, ORR Service Rd. to 500 Mters. at Ghanapur. 9348101666 / 9966066662. NT-313881

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073. NT-319433-All

లేడీ టెలికాలర్స్

★ఏ.ఎస్.రావ్ నగర్ నందు పని చేయుటకు ''లేడీ టెలికాలర్స్'' కావలెను. జీతం: 10K-12K + ఇన్సెంటివ్స్, వయస్సు: 25-35 సం।।లు. హాస్‌వైఫ్స్ కూడా అర్హులే. Ph: 6303919015. NT-313992

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్

★యూనిఫామ్స్ స్థిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా ''టైలర్స్'' మరియు ''కట్టింగ్ మాస్టర్స్'' కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319360

MACHINE FOR SALE

★బ్రాండెడ్ సుగర్ కేన్ జ్యూస్ మెషీన్ సేల్ అండర్ వారంటీ 100% 304 స్టెయిన్‌లెస్ స్టీల్ & వేస్ట్ కలెక్షన్ బాక్స్‌తో అమ్మకానికి కలదు. 9841590596. NT-319821

CHANGE OF NAME

★I, RAJASEKHAR, S/o. Ramulu, R/o. H.No. 10-128, PVN Colony, Malkajgiri, Medchal, TS. My Name Changed as RAJASHEKHAR HARIJAN for all future purpose. NT-319384

★I, SHENDE JYOTIBAI SANJAY, D/o. Sanjay Shende, R/o. Plot # 9, Flat # 201, Kamlapuri Colony Phase 3 VTC: Khairatabad, Srinagar Colony, Hyderabad-500 073 have Changed My Name to JYOTI SANJAY SHENDE for all purposes. NT-10074

★I, SHAIK ZUBAIR KAREEM, S/o. Shaik Mohammed Siraj Ahmed, R/o. H.No. 1-5-6/12, Sri Krishna Colony, Near GHMC Park, Musheerabad, Hyd., TS-20. Changed My Name from SHAIK MOHAMMED ZUBAIR KAREEM to SHAIK ZUBAIR KAREEM. NT-319699

LOST

★I, SUSHANT SHEKHAR JHA, R/o. Plot No. 1, GMR SEZ Ltd., Shamshabad, R.R. Dist. I Lost My Original Passport No. V632767, Expired on 26-03-2006, while going to Shamshabad. If found, Call: 7033366956. NT-311080

★Mr. SAI KRISHNA CHAITANYA PRABHALA, a Resident of L.B. Nagar, Hyderabad has reported the Loss of his Passport. On the evening of 28th January, 2024, while re-turning from Dabeerpura Railway Station with his Mother, Mr. Prabhala Noticed his Original Passport missing from his pocket. Despite thorough searching, the Document remains untraceable. Mr. Prabhala urges authorities to take swift action and assist in locating his Lost Passport, e-mphasizing its significance for personal and professional matters. Contact: Sai Krishna Chaitanya Prabhala, Phone: 9502465480, 8978088914. NT-319698

★I, L.R.K. MURTHY, S/o. L.Naganna, R/o. Plot No. 29, Ushodaya Colony, Gudimalkapur, Hyderabad-500 028, TS. Lost My Sale Deed Document, B.No. 5199/2002, while walking in to My Venture at Narkhuda, Shamshabad on 15-01-2024 at around 12.00 PM. If anyone found, please Contact: 9849660575. NT-319434

★I, TANEERU RADHAMMA, W/o. Taneeru Kondaiyya, H.No. 3-16-102/8/1, Ramanthapur, Amberpet, Hyderabad-500 013. Lost My Original Sale Deed Document No. 23070/2006 while I was went to My Advocate Office @ L.B. Nagar. If anyone found, please Contact: 9059881371. NT-319712

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటన